---

నీ సోకు చూడకుండ నవనీతమ్మ నే నిముసమైన బతకలేనె ముద్దుల గుమ్మ

నీ నీడ వదిలి ఉండలేనే ముద్దుల గుమ్మ

ఎంత మాయగాడవురా రమణయ్ మావ నిన్నే తల్లి కన్నదిరా వయ్యారి మావ

నీ కెన్ని విద్యలున్నయ్ రా వయ్యారి మావ

నీవు చూసే చూపులకు వన్నెలాడీ నీరుగారి పోతానె చిన్నెలాడి

మనసు దాచుకోలేను నవనీతమ్మ వట్టి మాటలేమి చెప్పలేను ముద్దులగుమ్మా

నీ సోకు చూడకుండ నవనీతమ్మ నే నిముసమైన బతకలేనె ముద్దుల గుమ్మ

నీ నీడ వదిలి ఉండలేనే ముద్దుల గుమ్మ

ముచ్చట్లు చెబుతావు వన్నెకాడ మోసపుచ్చి పోతావు చిన్నవాడ

మాటవరసకైన నువ్వు రమణయ్ మావా ఒక్క మాటైన ఇచ్చావా రమణయ్ మావా

ఎంత మాయగాడవురా రమణయ్ మావ నిన్నే తల్లి కన్నదిరా వయ్యారి మావ

నీ కెన్ని విద్యలున్నయ్ రా వయ్యారి మావ

నీ తోటి సరసమాడి పడుచు పిల్లా నెల్లూరు వెళతానే గడుసు పిల్లా

మళ్ళి తిరిగి వస్తానే నవనీతమ్మా నిను మరచిపోయి ఉండలేనె ముద్దులగుమ్మా

నీ సోకు చూడకుండ నవనీతమ్మ నే నిముసమైన బతకలేనె ముద్దుల గుమ్మ

నీ నీడ వదిలి ఉండలేనే ముద్దుల గుమ్మ

నెల్లూరు పోతేను నీటుగాడా తెల్ల బియ్యం తెస్తావా నీటు గాడా

పక్క ఊళ్ళో నువ్వుంటె రమణయ్ మావనే ప్రాణాలు నిల్పలేను రమణయ్ మావ

ఎంత మాయగాడవురా రమణయ్ మావ నిన్నే తల్లి కన్నదిరా వయ్యారి మావ

నీ కెన్ని విద్యలున్నయ్ రా వయ్యారి మావ

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy